


stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




# మల్కాజగిరి లోక్ సభ నియోజకవర్గానికి

# రారాజు


## ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని సెటిలైన శంభీపూర్ రాజు



అనుక్షణం ప్రజలతో మమేకం అయ్యే నాయకుణ్నే గులాబీ బాస్ మల్కాజగిరి లోక్ సభ నియోజక వర్గానికి ఎంపిక చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో మల్కాజగిరి నుంచి మేడ్చల్ మల్కాజగిరి జిల్లా బి.ఆర్.ఎస్. అధ్యక్షుడు, మండలిలో మాజీ విప్ శంభీపూర్ రాజును బరిలో దించుతున్నారు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు. శంభీపూర్ పేరును ఎంపిక చేయడంలో ఎలాంటి ఆశ్చర్యాలూ లేవు. ఎందుకంటే మల్కాజగిరినుంచి పోటీ చేయడానికి ప్రజల్లో ఆదరణ ఉన్న ఏకైక నాయకుడు శంభీపూర్ రాజే అన్నది పార్టీ వర్గాలే అంటున్నాయి. బి.ఆర్.ఎస్. పార్టీలో నాయకత్వానికి









మొదట్నుంచీ నమ్మకంగా ఉంటూ ప్రజలకు విధేయంగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా వెంటనే అక్కడ రెక్కలు కట్టుకుని వాలిపోయే నాయకుడు కాబట్టే జిల్లాలోనే శంభీపూర్ రాజుకు తిరుగులేని జనాదరణ జనాకర్షణ రెండూ ఉన్నాయి. మల్కాజగిరి లోక్ సభ స్థానం కోసం అన్ని రాజకీయ పార్టీల్లోనూ కోట్లకు కోట్లు ఖర్చు చేయడానికి పదుల సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుంతే.. పార్టీ తనకు అప్పగించిన కార్యక్రమాలను చేసుకుంటూ కూల్ గా ఉన్న శంభీపూర్ రాజు ఏ ప్రయత్నం చేయకుండానే పార్టీ నాయకత్వం ఆయన్ను పిలిచి మల్కాజగిరి నుంచి పోటీ చేయాలి రెడీగా ఉండు అని అద్భుతమై ఆఫర్ అందించింది. దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు నాయకత్వానికి శంభీపూర్ పై ఎంత గురి ఉందో.







